

# అతడే ఒక సైన్యం



## పట్టభద్రుల బరిలో గట్టి అభ్యర్థి మెండెం కిరణ్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

త్వరలో జరగనున్న నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎన్నిక రసవత్తరంగా ఉండబోతోందా..? బీఆర్ఎస్, కాంగ్రెస్ లాంటి ప్రధాన పార్టీలకు ఇండిపెండెంట్ల నుంచి షాక్ తప్పదా..? పరిస్థితి చూస్తూ అలాగే కనిపిస్తోంది. ఖమ్మం జిల్లా నుంచి ప్రముఖ విద్యావేత్త.. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచే అవకాశాలు కన్పిస్తుండటంతో.. పోటీ ఆసక్తికరంగా మారనుంది. సొంత సంస్థ ద్వారా గత పన్నెండేళ్లుగా నిరుద్యోగులు, పట్టభద్రుల సంక్షేమం కోసం కృషి చేస్తుండటం.. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కిరణ్ ను అభిమానిస్తుండటంతో పాటు... అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీలపై ప్రస్తుతం నిరుద్యోగులు, ఉద్యోగుల్లో ఉన్న అసంతృప్తి కిరణ్ వైపు ఓటర్లు మొగ్గు చూపేలా ప్రభావితం చేస్తోంది.



**మెండెం కిరణ్ కుమార్ నేపథ్యమిది :**

ఖమ్మం జిల్లాకు చెందిన మెండెం కిరణ్ కుమార్.. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో పీజీ పూర్తి చేసి.. పీహెచ్‌డీ చేస్తున్నారు. గతంలో సివిల్స్‌కు ప్రిపేరయ్యి.. నాలుగు సార్లు ఇంటర్వ్యూ వరకూ వెళ్లి కొద్ది మార్కులతో సర్వీస్ పొందలేక పోయారు. ఆ కసితో.. తన సొంత జిల్లాలో.. కనీసం 100 మందినైనా ప్రభుత్వ ఉద్యోగాలు సాధింపజేయాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఖమ్మం కేంద్రంగా 2014లో రైట్ ఛాయిస్ అకాడమీని స్థాపించారు. కృషి, పట్టుదల, సేవాభావంతో ముందుకు సాగుతూ వేలాది మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్ది రికార్డు సృష్టించా రు. వీరిలో మున్సి పల్ కమిషనర్లు, ఎస్.ఐలు, కానిస్టేబుళ్లు, వీఆర్వో, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు, గ్రూప్ 2 ఉద్యోగులు, ఉపాధ్యాయులు.. ఇలా ప్రతి డిపార్ట్ మెంట్లో కిరణ్ విద్యార్థులు ఉండటం విశేషం. ప్రస్తుతం వాళ్లందరూ కిరణ్ గెలుపు కోసం ఈ మూడు జిల్లాల్లో సైలెంట్ గా గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారితోనే కాదు.. గత పన్నెండేళ్లుగా వందలాది పోటీ పరీక్షల అవగాహన సదస్సులు, జాబ్ మేళాలు, ట్రైనింగ్ క్యాంపులు నిర్వహిస్తూ నిరంతరం నిరుద్యోగులు, పట్టభద్రులతో కిరణ్ సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. ఇంకా ఓటర్ల ఎన్ రోల్ మెంట్ ప్రాసెస్ మొదలు కాకముందే.. ఇప్పటికే మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో సుమారు లక్షన్నర మంది యువతతో జిల్లాలు, మండ లాలు, గ్రామాల వారీగా గట్టి నెట్ వర్క్ ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు అదనంగా మరో లక్ష మంది యువతకు 'ఆర్‌సీ ఎగ్జామ్స్' అనే యాప్ ద్వారా ఉచితంగా 40 వేల రూపాయల విలువ చేసే ఆన్ లైన్ కోర్సులను ప్రస్తుతం అందజేస్తున్నారు. మొత్తం మీద అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పై నిరుద్యోగుల్లో ఉన్న వ్యతిరేకత కిరణ్‌కు సానుకూలంగా మారే అవకాశం కల్పిస్తోంది.

**ఆరడుగుల పట్టుదల..**
**ఇంచుకూడా చలించని ఏకాగ్రత**

ఆరడుగుల పట్టుదల.. ఇంచుకూడా చలించని ఏకాగ్రత..మోముపై చక్కని చిరువ్వు.. అతని కళ్లద్దాల మాటున శోధించి సాధించేలా అతని నిశిత పరిజ్ఞానపు ఆనవాళ్లు.. విజ్ఞాన వినువీధుల్లో దూసుకెళ్లే క్షిపణుల్లాంటి ఆలోచనలు.. 'రైట్ ఛాయిస్' విజ్ఞాన వేదికపై తణుకులీనుతున్న ధృవతార.. రెండు తెలుగు రాష్ట్రాల్లో సగర్వంగా నిలబడ్డ నిలువెత్తు యువ ఆశా'కిరణం'.. కోచింగ్ సెంటర్లు ఎన్ని ఉన్నా 'రైట్..రైట్..' అంటూ లక్షలాది మంది నిరుద్యోగుల నోట వినిపిస్తున్న సంస్థ అధినేత.. లక్షలాది మంది యువతకు స్ఫూర్తి మంత్రం.. ఇలా చెప్పుకుంటూ పోతే.. రైట్ ఛాయిస్ అకాడమీ అధినేత మెండె కిరణ్ కుమార్ గురించి చాలానే ఉంటుంది. కొందరి జీవితాలు ఎవరికీ తెలియకుండానే ముగుస్తాయి.. కానీ కిరణ్ లాంటి కొందరి జీవితాలు మాత్రం ఎదుటివారికి స్ఫూర్తినిస్తూ ముందుకు సాగుతాయి. నిరాశలో నిండిన యువతకు ఉద్యోగల వేటలో కొంగొత్త ఆశలను కల్పించే సంకల్పం చేపట్టాడు. పాతాల కిరణాలతో నిరాశల చీకట్లను చీల్చుతూ..ఆశల వెలుగులు నింపుతూ అవరోధాలనే అవకాశాలుగా, కష్టాలనే కార్య సాధనాలుగా మలచుకుని ముందుకు సాగేలా కృషి చేస్తున్న యువతకు అద్భుతమైన ప్రేరణ మెండెం కిరణ్‌కుమార్ సార్ మరింత మందికి స్ఫూర్తి నివ్వాలి.